# ఆయారాం.. గాయారామ్‌ల మాటలు నమ్మొద్దు

- కాంగ్రెస్ చేసిన గాయాలు ప్రజలు ఇంకా మరచిపోలేదు
- బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- కోదాడ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం



కోదాడ రూరల్ : రామలక్ష్మీపురంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌తో సంతోషం పంచుకుంటున్న ఆడబిడ్డలు

కోదాడ రూరల్, నవంబర్ 4 : నియోజవర్గంలో కొందరు ఆయారాం.. గాయారాంలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టి, వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని బీక్యాతండా, రామలక్ష్మీపురం, గణపవరం గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన గాయాలను ప్రజలు మరచిపోలేదని, కష్టాల్లో పట్టించుకోకుండా ఎన్నికల వేళ కపట ప్రేమ చూపెడుతున్న వారిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పడావుపడిన గ్రామాలు ప్రస్తుతం పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాయన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా సకల జనులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్న వారిని గెలిపించాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రజలు ప్రచారానికి నీరాజనం పట్టి తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితారెడ్డి, సమన్వయ కమిటీ మండల సభ్యులు శంకర్‌శెట్టి కోటేశ్వర్‌రావు, గంటా శ్రీనివాస్, బాలబోయిన వేలాద్రి, ఎండ్లపల్లి వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కోళ్లరి వెంకటేశ్వర్లు, ఎస్‌కే.ఉద్దండు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మోతెకు చేరుకున్న కాళేశ్వరం జలాలు

మోతె, నవంబర్ 4 : మండలంలో బాలుతండా, లాల్ తండా, రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామాలకు ఎస్సారెస్పీ కాల్వతో కాళేశ్వరం జలాలు శనివారం చేరాయి. దీంతో మండలంలోని చెరువులు, కుంటలు నిండి పంటలు పుష్కలంగా పండే అవకాశముంది. కాళేశ్వరం జలాల రాకతో తాగునీటి ఢోకా లేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



రాఘవపురం ఎక్స్ రోడ్డు వద్ద చేరుకున్న గోదావరి జాలాలు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్

## కోదాడలో గులాబీ జెండా ఎగురవేయాలి

- బీఆర్ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్

కోదాడ టౌన్, నవంబర్ 4 : కోదాడలో గులాబీ జెండా ఎగురవేయాలని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్(బీఆర్ఎస్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ ప్రజలను కోరారు. పట్టణంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నయీమ్ ఆధ్వర్యంలో అసంఘటితరంగ కార్మికులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యాదవ్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కార్మికులందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు జానిమియా, షేక్ బాబు, బషీర్, జిలానీ, షహీన్, వెంకీ, రఫీ, నర్సయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కే సంపూర్ణ మద్దతు ప్రకటించాలి

- పలు మండలాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కోదాడ టౌన్, నవంబర్ 4 : ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న బీఆర్ఎస్‌కే తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పలువురు వార్డు కౌన్సిలర్లు కోరారు. పట్టణంలోని 1, 13, 16, 22, 25, 28వ వార్డుల్లో శనివారం వారు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కుమారుడు కల్యాణ్, కుమార్తె కావ్యతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట మధు, కల్లూరి పద్మజ, అలవాల వెంకటేశ్వర్లు, అనంతారపు బ్రహ్మం, నెమ్మాది దేవమణి, చింతల నాగేశ్వర్‌రావు, వంశీ, బుడిగం నరేశ్ పాల్గొన్నారు.

### అభివృద్ధి, సంక్షేమాన్ని గెలిపించాలి

కోదాడ టౌన్ : కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోకుండా, నిరంతరం అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడే ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని నడిగూడెం ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు కోరారు. పట్టణంలోని 21వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతీశ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి శనివారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి మరోసారి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ కోడలు శ్రేయ, వార్డు అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, తదతర నాయకులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలపై ప్రచారం

నడిగూడెం : మండలంలోని రామాపురం గ్రామంలో ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు ప్రభుత్వ పథకాలపై శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు.



కోదాడ టౌన్ : 21వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ జ్యోతీమధుబాబు, నాయకులు

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.


మునగాల : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తరపున ప్రచారంలో భాగంగా ఆయన తనయుడు కల్యాణ్ మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం పూజలు చేశారు. అనంతరం ఇంటింటి ప్రచారంలో పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వల్లాపురంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, ఎలక వెంకట్‌రెడ్డి, సర్పంచులు వీరంరెడ్డి లింగారెడ్డి, చింతకాయల ఉపేందర్, కొప్పుల వీరమ్మ, నంద్యాల విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ సీతారాములు పాల్గొన్నారు.



కోదాడ టౌన్ : 16వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్ కల్లూరి పద్మజ



మునగాల : రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కుమారుడు కల్యాణ్



మునగాలలో ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ



మునగాల : మాధవరంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నడిగూడెం : వల్లాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పట్టుబడిన మద్యాన్ని చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

## ఎక్సైజ్ అధికారుల దాడులు

హుజూర్‌నగర్, నవంబర్ 4 : నియోజకవర్గంలో డీఎఫ్‌టీ సూర్యాపేట, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం బెల్ట్‌షాపులపై దాడులు చేసి 294 లిక్కర్ బాటిళ్లు, 120 బీరు సీసాలు, 10 సారాయి, 800 లీటర్ల పానకం ధ్వంసం చేసి, నాలుగు ద్విచక్ర వాహనాలు సీజ్ చేయడంతో పాటు, ఏడు గురిపై కేసులు నమోదు చేసినట్లు హుజూర్‌నగర్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందితో పాటు ఎస్‌ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, వెంకన్న, దివ్య, నాగయ్య, రవి, నాగరాజ్, నరేశ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలకు సహకరిస్తున్నారని ఎంపీఓ, ఏపీఓలపై ఫిర్యాదు

మోతె, నవంబర్ 4 : మండలంలో పని చేస్తున్న మండల పంచాయతీ అధికారి హరిసింగ్, ఏపీఓ మహేశ్ కాంగ్రెస్ మద్దతుగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు కలెక్టర్ వెంకట్రావ్, డీపీఓ, డీఆర్‌డీఓలకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీఓ కొన్నేళ్లుగా ఓ రాజకీయ పార్టీకి మద్దతుకాస్తూ వారికి మాత్రమే పనులు చేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్‌లో మీకు మంచి జరగదని పలువురి వద్ద పేర్కొంటున్నట్లు తెలిపారు. ఉపాధి కూలీల వద్ద సైతం పలానా పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేసినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఉపేందర్, మల్సూర్, లెనిన్‌కుమార్, నగేశ్ ఉన్నారు.